# పట్టాలిచ్చిన కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం

- నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్



ప్రచారం చేస్తున్న నస్పూర్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్

శ్రీరాంపూర్, నవంబర్ 4: శ్రీరాంపూర్, నస్పూర్ ఏరియాలోని సింగరేణి స్థలాలపై పట్టాలిచ్చి హక్కు కల్పించి కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా 17 వార్డు హిమ్మత్‌నగర్, గాంధీనగర్, సుందరయ్యనగర్, ఆర్కే 6 గుడిసెల్లోని ఇంటింటా, వాడవాడలా వార్డు ఇన్‌చార్జి గుంట జగ్గయ్య ఆధ్వర్యంలో నస్పూర్ చైర్మన్ ప్రభాకర్, నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కేసీఆర్ మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రజలను కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు గుడిసెల స్థానంలో ఇప్పుడు బంగ్లాలు కట్టుకొని నివాసం ఉంటున్నారని చెప్పారు. ప్రతీ వార్డులో అన్ని విధాలా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు కాలుకు మట్టి అంటకుండా సిమెంటు రోడ్లు నిర్మించిన ఘనత నడిపెల్లి దివాకర్‌రావుకే దక్కుతుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే దివాకర్ రావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి పవన్, మాజీ జడ్పీటీసీ తిప్పని రామయ్య, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షుడు అన్నయ్య, కేంద్ర చర్చల ప్రతినిధి ఏనుగు రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు బెడిక లక్ష్మి, బౌతు లక్ష్మి, చీడం మహేశ్, మండల మహిళా అధ్యక్షురాలు రౌతు రజిత, ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు గర్సె రామస్వామి, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం, కమలాకర్ రావు, రఫీఖ్‌కాన్, చిలుముల నాగరా జు, పెర్క సత్తయ్య, స్వామి, శ్రీనివాస్, ఎర్రయ్య, బండి తిరుపతి, తిరుమల్‌రావు, నోముల నరేందర్‌రెడ్డి, ప్రశాంత్, రౌతు సత్యనారాయణ పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధులు@ 12

- చెన్నూర్ నియోజకవర్గంలో ఓటర్లు
- 90 నుంచి 99 ఏళ్ల ఓటర్లు 279

కోటపల్లి, అక్టోబర్ 29: చెన్నూర్ నియోజకవర్గంలో శతాధిక ఓటర్లు 12 మంది ఉన్నారు. వందేళ్లపైబడిన వయసు ఉన్నవారు ప్రస్తుతం జరగనున్న ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వీరు వినియోగించుకోనున్నారు. చెన్నూర్ నియోజకవర్గంలోని మందమర్రి మండలంలో ఆరుగురు, భీమారం మండలంలో ఒకరు, చెన్నూర్ మండలంలో ముగ్గురు, కోటపల్లి మండలంలో ఇద్దరు చొప్పున 100 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు ఉన్నారు. కాగా 90 నుంచి 99 ఏళ్ల లోపు వయసు ఉన్న ఓటర్లు 279 మంది ఓటర్లు ఉన్నారు.



వృద్ధురాలికి 12డీ ఫామ్ అందజేస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

### ఓటు హక్కు వినియోగానికి అవకాశం

నడవలేని స్థితిలో ఉన్న 80 ఏండ్ల వయసు గల వృద్ధులకు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. ఓటరు జాబితాలో పేరుండి 80 ఏండ్ల వయసు పైబడిన వృద్ధులు ఎవరూ ఉన్నా బీఎల్వోకు సమాచారం అందిస్తే బీఎల్వో 12డీ పామ్ అందజేస్తారు. అందులో ఓటరు పూర్తి వివరాలను నమోదు చేసి వాటిని బీఎల్వోలకు అందజేస్తే ఆ వివరాలను ఉన్నతాధికారులకు అందజేసి ఆ వృద్ధులు ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పిం చనున్నారు. ముందుగా పేర్లు నమోదు చే సుకున్న వారికే ఈ అవకాశం ఉండనుండ గా, 80 ఏండ్ల వయసుగల వృద్ధులను గుర్తించి వారికి ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అంశం పై బీఎల్వోలు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలనే లక్ష్యంతో గ్రామాల్లో ఎన్నికల అధికారులు చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



గని మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్

# రికవరీకి వ్యతిరేకంగా టీబీజీకేఎస్ నిరసన

బెల్లంపల్లి, నవంబర్ 4: బ్యాంకు ఖాతాల నుంచి తమకు సంబంధం లేకుండా, సంతకాలు చేయకుండా సొమ్ము రికవరీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గని ఆవరణలో నిరసన వ్యక్త చేశారు. గని పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిట్ కార్యదర్శి మాట్లాడుతూ ఏఐటీయూసీ నాయకులు కార్మికుల అనుమతి లేకుండా వారి బ్యాంకు ఖాతాల నుంచి రూ. 500, 1000 చొప్పున రికవరీ చేయడమేమిటని ప్రశ్నించారు. కార్మికుల వ్యక్తిగత సమాచారాన్ని అధికారులు ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏరియా నాయకులు రాజనాల రమేశ్, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రతి ఖర్చునూను లెక్కించాలి





మాట్లాడుతున్న కలెక్టర్‌బదావత్ సంతోష్

నస్పూర్, నవంబర్ 4 : జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు పోటీచేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రతి ఖర్చునూ లెక్కించాలని చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల ఖర్చుల పరిశీలకులు అశోక్‌కుమార్, మంచిర్యాల నియోజకవర్గ పరిశీలకులు పవన్ అన్నారు. శనివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ రాహుల్, మోతీలాల్, రిటర్నింగ్ అధికారులు రాములు, సిడాం దత్తుతో కలిసి నోడల్ అధికారులు, ఫ్లైయింగ్‌స్క్వాడ్, వీడియో పరిశీలన, అకౌంటింగ్, ఖర్చుల పరిశీకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ న్నికల ఖర్చుల పరిశీలకులు మాట్లాడుతూ ఎ న్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది విధులపై చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రేట్‌చార్ట్ ప్రకారం ఖర్చుల వివరాలు లెక్కించాలని, నివేదికలను సకాలంలో రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. దినపత్రికలు, చానళ్లు, సోషల్‌మీడియాలో ప్రచురితం, ప్రసారం అవుతున్న ప్రకటనలు, పెయిడ్ న్యూస్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రతి అంశాన్ని రిజిష్టర్‌లో నమోదు చేయడంతో పాటు సంబంధిత అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారుల ద్వారా నోటీసులు చేయాలని తెలిపారు. వీడియో సర్వేయలెన్స్ బృందాల ద్వారా చిత్రీకరించబడిన వీ డియోలను వీడియో పరిశీలకుల బృంద స భ్యులు క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. మా

# శాంతియుత ఎన్నికలకు సహకరించాలి

పెంచికల్ పేట్, నవంబర్ 4: అసెంబ్లీ ఎన్నిక లు శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఒ క్కరూ సహకరించాలని కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ పేర్కొన్నారు. మండలంలోని కొండపల్లి గ్రామంలో కేంద్ర బలగాలతో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిషేధిత గుడుంబా, గుట్కా, జూదం, కోడిపందాలు వంటివి గ్రామాల్లో నిర్వహించకూడదని, ఒక వేళ నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రా మాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమా చారం ఇవ్వాలని కోరారు. పత్రాలు లేని వాహనాలను గుర్తించామని, సరైన పత్రాలు చూపించి వాహనాన్ని తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ రూరల్ సీఐ నాగరాజు, సర్పంచ్ సంజీవ్, ఎస్ఐలు కొమురయ్య, సనత్ కుమార్, కేంద్ర బలగాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



కొండపల్లిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ కరుణాకర్

# అట్టహాసంగా జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 4 : జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్‌లో శని వారం జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలు అట్టహాసంగా జరిగాయి. మానవ జాతి ప్రయోజనం కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ' అనే ముఖ్య అంశంతో మిల్లెట్స్ ద సూపర్ ఫుడ్, ఆహార భద్రత రోజు వారి జీవితంలో ఆధునిక సాంకేతికత, ఆరోగ్య సంరక్షణలో ప్రస్తుత పురోగతులు, సమాజంలో మూఢనమ్మకాలు అనే ఉప అంశాలపై జరిగిన సైన్స్ డ్రామా పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రయోగ నైపుణ్యాలు పెంపొందించడమే ధ్యేయం కాకుండా సమాజంలోని సమస్యలకు పరిష్కారాలను చూపెడుతూ విద్యార్థులు నాటిక రూపంలో ప్రదర్శించారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు..

జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో ఉపాధ్యాయురాలు బీ శాంకరి నేతృత్వంలో ముత్యంపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన 'ప్రచార యుద్ధం' అనే డ్రామా మొదటి స్థానంలో నిలువగా, మంచిర్యాల మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు వనిత నేతృత్వంలో విద్యార్థులు ప్రదర్శించిన 'ఇంపార్టెన్స్ ఆఫ్ ఈటింగ్ మి ల్లెట్స్' అనే డ్రామా ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రథమ స్థానంలో నిలిచిన బృందం ఈ నెల 8న హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యా విజ్ఞాన పరిశోధన సంస్థలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో పాల్గొననున్నట్లు డీఈవో యాదయ్య వెల్లడించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, సెక్టోరియల్ కో ఆర్డినేటర్ చౌదరి, మంచిర్యాల ఎంఈవో జాడి పోచయ్య, న్యాయనిర్ణేతలు రాజగోపాల్, కే జనార్దన్, నారాయణరావు ఉన్నారు.



డ్రామా ప్రదర్శిస్తున్న విద్యార్థులు

# 6 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, నవంబర్ 4: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రస్తుతం డిగ్రీ మొదటి, రెండో సంవత్సరం చదువుతున్న సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 6 నుంచి అదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమవుతాయని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ దత్తాత్రేయ తెలిపారు. అలాగే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రస్తుతం డిగ్రీ అభ్యసిస్తున్న రెండు, మూడో సంవత్సర విద్యార్థులకు థియరీ క్లాసెస్ ఆదివారం నుంచి కాగజ్‌నగర్‌లోని ఎస్‌కేఈ డిగ్రీ కళాశాలలో ప్రారంభమవుతాయని, కావున విద్యార్థులు ఆయా తేదీల్లో హాజరు కావాలని ఆయన తెలిపారు.

# నకిలీ మద్యం విక్రయాల నియంత్రణకు చర్యలు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 4 : శాసనసభ నియోజక వర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నకిలీ మద్యం విక్రయాల నియంత్రణపై పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఆబ్కారీ, మద్యపాన నిషేధ శాఖ అధికారి నందగోపాల్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో అక్టోబర్ మూడో తేదీ నుంచి ఈ నెల మూడో తేదీ వరకు 421 ఎక్సైజ్ కేసులు నమోదు చేసి 324 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 1,404 లీటర్ల గుడుంబాతోపాటు తయారీకి ఉపయోగించే 55,300 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు చెప్పారు. బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి 577.415 లీటర్ల మద్యం, 1,020,32 బీర్లు, 1,170 కిలోల బెల్లం, 62 కిలోల ఆలం, 80 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకొని 183 కేసులు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. 20 వాహనాలను సీజ్ చేసి 26.28 లీటర్ల దేశీదారు స్వాధీనం చేసుకున్నామన్నారు. నకిలీ మద్యంను గుర్తించేందుకు గూగుల్ ప్లే స్టోర్‌లో వెరిట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మద్యం సీసాపై గల హోలోగ్రామ్ గల బార్‌కోడ్‌ను స్కాన్ చేస్తే మద్యం తయారీ తేదీ, పరిమాణం, జారీ చేయబడిన మద్యం దుకాణం వివరాలు లభిస్తాయన్నారు. అక్రమ మద్యం సమాచారాన్ని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ల(మంచిర్యాల - 87126 58788, బెల్లంపల్లి - 87126 58785, లక్సెట్టిపేట - 87126 58787, చెన్నూర్ - 87126 58786)కు గాని, కంట్రోల్ రూం (1800 425 2523)కు గాని సమాచారం అందించాలని ఆయన కోరారు.